ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 04.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ నెల 9 వ తేదీన శాసన సభ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళలో ఎన్నికల ప్రచారం చేస్తారు.
2. దేశంలో వంట గ్యాస్, పెట్రోల్ నిరంతరం అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం తెలియచేసింది.
3. దేశంలో అనేక చోట్ల ఈరోజు వడగళ్ల వానలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. ఐపీఎల్ క్రికెట్ లో ఈరోజు ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ తో ఢిల్లీలో సాయంత్రం 3:30కి, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ తో అహ్మదాబాద్ లో సాయంత్రం 7:30 కి తలపడతాయి.

--------------------------------

**KERALAM- POLL CAMPAIGN**

అస్సాం, పుదుచ్చేరి, కేరళ, తమిళనాడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కేరళలో ఎన్నికల ప్రచారానికి కేవలం నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో, ప్రధానమంత్రితో సహా పలువురు జాతీయ స్థాయి సీనియర్ నాయకులు ప్రచారం కోసం రాష్ట్రానికి చేరుకుంటున్నారు. సీనియర్ బిజెపి నాయకుడు నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం 3 గంటలకు తిరువల్లలో జరిగే ఎన్డీయే బహిరంగ సభకు హాజరుకానున్నారు. ఆ కార్యక్రమం అనంతరం మోదీ తిరువనంతపురానికి చేరుకుని, కిళ్లిప్పాలం నుండి కరామన వరకు నిర్వహించే ఎన్డీయే రోడ్‌షోలో పాల్గొంటారు. మరోవైపు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈరోజు ఆలప్పుళలో జరిగే యూడీఎఫ్ ప్రచారంలో

పాల్గొంటారు; ఆయన కొచ్చి  కున్నత్తునాడ్‌లో జరిగే ప్రచార కార్యక్రమాలకు కూడా హాజరవుతారు. వీరితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు ఇతర జాతీయ నాయకులు కూడా కేరళలోని వివిధ జిల్లాల్లో ఈరోజు, రేపు జరుగుతున్న బహిరంగ సభలు  రోడ్‌షోలలో పాల్గొంటూ చురుగ్గా ప్రచారం నిర్వహిస్తున్నారు.

**NSD**

**-------------------------**

**FUR. REV. PM-PUDUCHERRY ROAD SHOW**

బీజేపీ నాయకుడు నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం పుదుచ్చేరిలో ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా రోడ్‌షో నిర్వహించారు. సుమారు 35 నిమిషాల పాటు సాగిన ఈ రోడ్‌షో, అజంతా సిగ్నల్ జంక్షన్ నుండి రాజా థియేటర్ సిగ్నల్ వరకు అన్నా సలై మీదుగా 1.2 కిలోమీటర్ల మేర కొనసాగింది. ప్రధానమంత్రి ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణిస్తూ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు  మద్దతుదారులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి ఎన్. రంగసామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వి.పి. రామలింగం, హోం మంత్రి ఎ. నమశ్శివాయం ప్రధానమంత్రితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు, పిల్లలు  అన్ని వయసుల వారు పెద్ద సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా నిలబడి, పార్టీ జెండాలు ఊపుతూ, ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రధానిపై పూలవర్షం కురిపించారు. సుమారు 1,500 మంది పోలీసులు పారామిలటరీ బలగాలను బారికేడ్ల వెంబడి మోహరించారు. రోడ్‌షో ముగిసిన అనంతరం ప్రధానమంత్రి హెలికాప్టర్ ద్వారా చెన్నై బయలుదేరి వెళ్లారు.

**NSD**

**-------------------------**

**TN-NOMINATIONS**

ఎన్నికలు జరగనున్న తమిళనాడులో, అన్నాడీఎంకే (AIADMK) నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో తాము పోటీ చేయనున్న 27 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితాలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్, తెలంగాణ పుదుచ్చేరి మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్  రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ ఉన్నారు. 2021లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 20 స్థానాల్లో పోటీ చేసి

నాలుగు స్థానాలను గెలుచుకుంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ఈరోజు తమిళనాడులోని 28 అసెంబ్లీ స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. నామినేషన్ల దాఖలుకు సోమవారంతో గడువు ముగియనుండగా, నాలుగు నియోజకవర్గాల్లో బీజేపీ  కాంగ్రెస్ అభ్యర్థులు నేరుగా తలపడనున్నారు.

**NSD**

-------------------------

**EC- DIRECTIVES**

**పశ్చిమ బెంగాల్** అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు  డాక్టర్ వివేక్ జోషిలు ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్లు, ఏడీజీలు, ఐజీలు, జిల్లా మెజిస్ట్రేట్లు  ఎస్పీలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు ఎటువంటి భయం లేకుండా ఓటు వేసేలా చూడాలని, ఎన్నికలు హింసకు, బెదిరింపులకు  ప్రలోభాలకు తావులేకుండా జరగాలని వారు స్పష్టం చేశారు.

**NSD**

-------------------------

**West Bengal**

పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లా కలియాచక్ ఘటనలో ప్రధాన నిందితులైన మొఫాకెరుల్ ఇస్లాంకు 14 రోజుల పోలీస్ కస్టడీ, అక్రముల్ బగానీకి 6 రోజుల పోలీస్ కస్టడీని కోర్టు విధించింది. బీడీఓ (BDO) కార్యాలయాన్ని ముట్టడించిన గుంపును రెచ్చగొట్టిన ఆరోపణలపై వీరిద్దరినీ అరెస్టు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు కార్యాలయంలోని న్యాయ అధికారులను తొమ్మిది గంటల కంటే ఎక్కువ సమయం ఆహారం, నీరు లేకుండా నిర్బంధించారు. అంతకుముందు, బుధవారం కలియాచక్-2 బీడీఓ కార్యాలయంలో ఏడుగురు న్యాయ అధికారుల ముట్టడిపై దర్యాప్తు చేసేందుకు 40 మంది సభ్యులతో కూడిన ఎన్ఐఏ (NIA) బృందం మాల్దా జిల్లాకు చేరుకుంది.

**NSD**

-------------------------

**LPG**

దేశంలో పెట్రోల్, డీజిల్  ఎల్‌పీజీ (LPG) లభ్యతను నిర్ధారించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ కోసం ఆందోళనతో కొనుగోళ్లు (panic purchase) చేయవద్దని, అలాగే అనవసరంగా ఎల్‌పీజీ సిలిండర్లను బుక్ చేయవద్దని పౌరులకు సూచించింది. మరోవైపు, ఇండియన్ ఆయిల్ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. గృహాలకు ఎల్‌పీజీ సరఫరాను అంతరాయం లేకుండా కొనసాగిస్తున్నామని, ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 28 లక్షల ఎల్‌పీజీ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని తెలిపింది. ఎల్‌పీజీ రీఫిల్ బుకింగ్ కోసం ఎస్ఎంఎస్ (SMS)  ఐవీఆర్ఎస్ (IVRS) వంటి డిజిటల్ మార్గాలను ఉపయోగించాలని కంపెనీ వినియోగదారులను ప్రోత్సహించింది.

**NSD**

**-------------------------**

**RAJNATH SINGH-AP VISIT**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్నంలోని ప్రముఖ డీఆర్‌డీఓ (DRDO) ల్యాబ్ అయిన నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ (NSTL)లో అత్యాధునిక 'లార్జ్ కావిటేషన్ టన్నెల్' (LCT) సౌకర్యానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు సిబ్బందిని ఉద్దేశించి రక్షణ మంత్రి మాట్లాడుతూ, ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల విదేశీ టెస్టింగ్ మౌలిక సదుపాయాలపై ఆధారపడటం తగ్గుతుందని, కీలకమైన నౌకాదళ వ్యవస్థలను భారతదేశం స్వదేశీంగా రూపకల్పన చేయడానికి, అభివృద్ధి చేయడానికి పరీక్షించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు.

ఎల్.సి.టి (LCT)ని ఒక పరివర్తనాత్మక అడుగుగా అభివర్ణించిన ఆయన, ఇది ప్రొపల్షన్ పరిశోధనను బలోపేతం చేస్తుందని, శబ్ద నియంత్రణను మెరుగుపరుస్తుందని  సబ్‌మెరైన్లు (జలాంతర్గాములు), నౌకల యొక్క 'స్టెల్త్' (శత్రువుల రాడార్లకు చిక్కని) సామర్థ్యాలను పెంచుతుందని చెప్పారు.

**NSD**

**-------------------------**

**AGRICULTURE FEST**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రాయ్‌సేన్‌లో ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు జాతీయ స్థాయి అధునాతన వ్యవసాయ ఉత్సవం నిర్వహించనున్నారు. రైతులు ఆధునిక అధునాతన వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవడంలో సహాయపడేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. మూడు రోజుల పాటు సాగే ఈ మేళాలో దేశవ్యాప్తంగా ఉన్న రైతులు, శాస్త్రవేత్తలు, కంపెనీలు నిపుణులు ఒకే వేదికపైకి రానున్నారు. విత్తనాల నుండి పంటల విక్రయం వరకు వ్యవసాయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకే చోట అందించడమే ఈ ఉత్సవం ప్రధాన లక్ష్యం.

**NSD**

**-------------------------**

**IMD WEATHER**

జమ్మూ కాశ్మీర్, ముజఫరాబాద్, కేరళ, మాహే లడఖ్ ప్రాంతాల్లో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లలో రేపు పిడుగులతో కూడిన వడగళ్ల వానలు పడవచ్చని వాతావరణ సంస్థ అంచనా వేసింది.

ఐఎమ్‌డీ (IMD) సమాచారం ప్రకారం.. కోస్తా ఆంధ్రప్రదేశ్, అంతర్గత కర్ణాటక, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ విదర్భ ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**NSD**

**-------------------------**

**Afghanistan Earthquake**

హిందూకుష్ పర్వత ప్రాంతంలో గత రాత్రి సంభవించిన 5.8 తీవ్రత కలిగిన శక్తివంతమైన భూకంపం కారణంగా మధ్య ఆఫ్ఘనిస్తాన్‌లో కనీసం ఎనిమిది మంది మరణించారు. ఈ భూకంపం ఆఫ్ఘనిస్తాన్‌లోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు దేశమైన పాకిస్తాన్‌ను కూడా వణికించింది.

**NSD**

**-------------------------**

**MORN. IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఐదు వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. నిన్న జరిగిన ఈ మ్యాచ్‌లో 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్, 18.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇది వరుసగా రెండో ఓటమి ఈరోజు జరగనున్న మ్యాచ్‌లలో.. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మధ్యాహ్నం 3:30 గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. మరొక మ్యాచ్‌లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది.

**NSD**

**------------------------**

**KERALAM- POLL CAMPAIGN:** Campaigning has picked up for Assembly elections in Assam, Puducherry, Keralam, Tamil Nadu and West Bengal.With just four days remaining for election campaigning in Keralam, senior national leaders, including the Prime Minister, are reaching the state for campaign. Senior BJP leader and Prime Minister Narendra Modi will attend an NDA public meeting in Thiruvalla this afternoon at 3 PM. Following the event, Shri Narendra Modi will travel to Thiruvananthapuram, where he will participate in an NDA roadshow from Killippalam to Karamana. Senior Congress leader and Leader of the Opposition in the Lok Sabha, Rahul Gandhi, will take part in UDF campaign at Alappuzha today. He will also attend campaign programmes in Kochi and Kunnathunad. Several Union Ministers, Chief Ministers, State Ministers, and other national leaders are also actively campaigning across various districts in Keralam, taking part in public meetings and roadshows today and tomorrow.

**FUR. REV. PM-PUDUCHERRY ROAD SHOW**: Prime Minister and senior

BJP leader Narendra Modi held a roadshow in support of NDA candidates in Puducherry this evening.

The roadshow which lasted for 35 minutes covered a 1.2-kilometre stretch along Anna Salai, from Ajanta Signal junction to Raja Theatre signal. The Prime Minister travelled in an open vehicle, greeting and waving at the public, party workers, and supporters. Chief Minister N. Rangasamy, BJP

State President V.P. Ramalingam, Home Minister A. Namassivayam accompanied the Prime Minister. Large crowds, including women, children, and people of all ages, lined both sides of the road, waving party flags and greeting the Prime Minister with enthusiasm and showering flowers along his way. Music, drum beats, and dance performances added to the festive atmosphere. Around 1,500 police personnel, along with paramilitary forces, were deployed along barricaded stretches to regulate the crowd and ensure smooth and unhindered movement of the procession

**TN-NOMINATIONS**: In poll bound Tamil Nadu, BJP announced

candidates for the 27 seats it will be contesting in the AIADMK led NDA alliance. List includes Union Minister of State for Information and Broadcasting Dr. L. Murugan, former Governor of Telangana and Puducherry, Dr. Tamilisai Soundarrajan and State BJP Chief Nainar Nagendran. In the last Assembly elections held in 2021, BJP contested 20 seats and won four. Congress today announced their candidates for 28 Assembly seats in Tamil Nadu. With nominations closing on Monday, BJP and Congress will face off at four constituencies. namely Vilavancode, Colachel, Aranthangi and Ooty.

**EC- DIRECTIVES**: Chief Election Commissioner Gyanesh Kumar, Election

Commissioners Dr. Sukhbir Singh Sandhu and Dr. Vivek Joshi have directed the Chief Secretary, Director General of Police, Police Commissioner of Kolkata, Divisional Commissioners, Additional Director Generals of Police, IGs, District Magistrates, CPs, SSPs and SPs of West Bengal to ensure free, fair, transparent and impartial Assembly elections. They said that electors must have no fear, and the elections should be free from violence, intimidation and inducement. The directive also states that there should be no booth capturing or source jamming during the elections.

**<><>**

A court has ordered 14-days police custody to Mofakkerul Islam and 6 days police custody to Akramul Bagani, main accused in the Kaliyachok incident in Malda in West Bengal. Both were arrested for allegedly instigating the mob that gheraoed the BDO office. The protesters were demanding that names be included in the voters' list and held the judicial officials inside the office without food or water for more than nine hours. Earlier, a forty-

member NIA team arrived in the Malda district to investigate the siege of seven judicial officials at the Kaliyachok-2 BDO office on Wednesday.

**<><>**

The Election Commission has directed all States and Union Territories to grant a paid holiday to voters on polling day for upcoming Assembly elections in Assam, Kerala, Puducherry, Tamil Nadu and West Bengal. It said all eligible voters, including daily wage and casual workers, must receive a paid holiday with no wage deduction. Employers violating the order will face penalties. It has directed all State and UT Governments to issue necessary instructions to all concerned for strict compliance.

**<><>**

Government has assured that it is making all efforts to ensure availability of Petrol, Diesel and LPG in the country. It has advised citizens to avoid panic purchase of Petrol and Diesel as well as unnecessary booking of LPG. Meanwhile, The Indian Oil in a statement said, it has maintained uninterrupted LPG supply to households and is currently delivering around 28 lakh LPG cylinders daily. The company has encouraged customers to use digital modes such as SMS and IVRS for booking LPG refills.

**<><><>**

At least eight people were killed in central Afghanistan when a powerful 5.8-magnitude earthquake struck the Hindu Kush last night shaking different parts of Afghanistan and neighbouring Pakistan.

**RAJNATH SINGH-AP VISIT**: Union Defence Minister Rajnath Singh laid

the foundation stone for a state-of-the-art Large Cavitation Tunnel (LCT) facility at the Naval Science and Technological Laboratory (NSTL), a premier DRDO lab in Visakhapatnam, today. Addressing scientists and personnel, the Defence Minister said the facility will enable India to design, develop and test critical naval systems indigenously, reducing dependence on foreign testing infrastructure. He described the LCT as a transformative step that will strengthen propulsion research, improve noise reduction, and enhance stealth capabilities in submarines and ships.

**AGRICULTURE FEST**: A National-level advanced agriculture festival will

be organized in Raisen, Madhya Pradesh, from 11th April to 13th of this month. The event is being led by Agriculture Minister Shivraj Singh

Chouhan to help farmers learn modern and advanced farming methods. The three-day fair will bring together farmers, scientists, companies, and experts from across the country. The aim is to provide complete information about farming from seeds to selling crops all in one place.

**IMD WEATHER – EVE**: India Meteorological Department (IMD) has

forecast heavy rainfall over Jammu and Kashmir, Muzaffarabad, Kerala, Mahe and Ladakh tomorrow. The weather agency has predicted thunderstorms accompanied with hailstorms over Chhattisgarh, East Madhya Pradesh, East Rajasthan, Uttar Pradesh, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh and Uttarakhand for tomorrow. According to IMD, thunderstorms and lightning are likely to prevail over Coastal Andhra Pradesh, Interior Karnataka, Madhya Maharashtra,Odisha, Telangana and Vidarbha. Meanwhile, Odisha and Gangetic West Bengal may experience hot and humid weather till tomorrow.

**MORN. IPL**: In Indian Premiere League Cricket, Punjab Kings defeated

Chennai Super Kings by five wickets at the MA Chidambaram Stadium in Chennai. Chasing a victory target of 210 runs yesterday, Punjab Kings achieved the target of 210 runs for the loss of five wickets in 18.4 overs. It was CSK's sixth consecutive defeat at home. Today Delhi Capitals will take on Mumbai Indians at Arun Jaitley Stadium in Delhi. The match will start at 3:30 PM. In the another match, Gujarat Titans will face Rajasthan Royals at Narendra Modi Stadium, Ahmedabad. The match will start at 7:30PM.